TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 100 | ఎడిటర్ : ఎం. రమేష్ | సోమవారం, మార్చి 11, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## పదవిపై ఎలాంటి వ్యామోహం లేదు

### అధికారంలో పోతుందన్న భయం లేదు


### పేదోడి భవిష్యత్ మార్చాలన్నదే ధ్యేయం

### బాపట్ల జిల్లా మేదరమెట్లలో ఆదివారం నిర్వహించిన వైసీపీ సిద్ధం భారీ బహిరంగ సభలో సీఎం జగన్

పదవిపై తనకు వ్యామోహం కానీ.. అధికారం పోతుందన్న భయం కానీ ఎప్పుడూ లేవని ఏపీ సీఎం జగన్ అన్నారు. పేదోడి భవిష్యత్తును మార్చాలన్నదే తన లక్ష్యమని పేర్కొన్నారు. బాపట్ల జిల్లా మేదరమెట్లలో ఆదివారం నిర్వహించిన వైసీపీ సిద్ధం భారీ బహిరంగ సభలో వైఎస్ జగన్ మాట్లాడారు. ప్రతి హిస్టరీ బుక్‌లో పేరు ఉండాలన్నదే తన కోరిక అని ఈ సందర్భంగా జగన్ బయటపెట్టారు. చనిపోయినా సరే పేదల గుండెల్లో బతికి ఉండాలన్నది తన ఆశ అని పేర్కొన్నారు. అందుకే అధికారం అడుగుతున్నా అని స్పష్టం చేశారు. ఇతర పార్టీల పొత్తులతో చంద్రబాబు ఎన్నికలకు వస్తున్నారని.. ప్రజలే బలంగా మనం తలపడబోతున్నామని ఏపీ సీఎం జగన్ తెలిపారు. ఇది ధర్మ, అధర్మాల మధ్య జరిగే యుద్ధమని అన్నారు. పొత్తులతో చంద్రబాబు వస్తుంటే.. ప్రజలే బలంగా మనం తలపడబోతున్నామని అన్నారు. రాబోయే కురుక్షేత్రంలో శ్రీకృష్ణుడి పాత్ర ప్రజలదే అని పేర్కొన్నారు. ఈ యుద్ధంలో అర్జునుడి పాత్ర తనదని అన్నారు. కౌరవ సైన్యంపై యుద్ధం చేయబోతున్నామని.. జమ్మి చెట్టు మీద ఇంతకాలం దాచిన ఓటు అనే ఆయుధాన్ని ప్రయోగించాల్సిన సమయం వచ్చిందని జగన్ పిలుపునిచ్చారు. సిద్ధం అంటేనే ఓ ప్రజా సముద్రం కనిపిస్తోందని చెప్పారు. జగన్‌ను ఓడించాలని ప్రతిపక్షాలు చూస్తుంటే.. పేదలను గెలిపించాలని తాను చూస్తున్నానని జగన్ అన్నారు. మరో చారిత్రక యుద్ధానికి సిద్ధమా అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. చంద్రబాబులా తనకు ఎవరితోనూ పొత్తు లేదని.. తన వెంట నడిచే పొలిటికల్ స్టార్స్ లేరని అన్నారు. తనకు ప్రజలే స్టార్ క్యాంపెయినర్లు అని తెలిపారు. వచ్చే ఎన్నికల కోసం ఉత్తరాంధ్ర, రాయలసీమ, ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా సిద్ధమైందని అన్నారు. చంద్రబాబు గుండెల్లో జగన్ రైళ్లు పరిగెత్తించారని.. అందుకే ఇన్ని పొత్తులు పెట్టుకుంటున్నాడని విమర్శించారు. ఏపీలో చంద్రబాబు సైకిల్ చక్రం తిరగడం లేదని.. అందుకే ఢిల్లీకి వెళ్లి పడిగాపులు కాస్తున్నారని ఎద్దేవా చేశారు. దత్తపుత్రుడితో కలిసి వెళ్లి మోకరిల్లుతున్నారని విమర్శించారు. తనపై అరడజను పార్టీలు బాణాలు ఎక్కుపెట్టాయని అన్నారు. ప్రజలు, దేవుడిని తప్ప పొత్తులు, ఎత్తులను నమ్ముకోలేదని చెప్పారు. ఒంటరిగా సింహంలా అందరికీ తోడుగా ఉన్నానని అన్నారు.



## శ్రీ కాళహస్తీశ్వర స్వామికి శ్రీశైలం మల్లన్న పట్టువస్త్రాలు



శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల నుంచి శ్రీకాళహస్తీశ్వరునికి పట్టు వస్త్రాలు సమర్పించినట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు. మార్చి 3నుంచి 16వ తేదీ వరకు శ్రీకాళహస్తీశ్వర బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగానే శ్రీశైల దేవస్థానం తరపున ఆదివారం నాడు ఏఈవో మోహన్, అర్చక వేద పండితులు పట్టువస్త్రాలు సమర్పించారు. వారికి శ్రీకాళహస్తి దేవస్థాన ఈవో నాగేశ్వరరావు, అర్చకవేద పండితులు సాదర స్వాగతం పలికారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీకాళహస్తీశ్వర స్వామికి పట్టువస్త్రాలు సమర్పించడం ఇదే తొలిసారి అని శ్రీశైల ఆలయ అధికారులు తెలిపారు.

## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

పీపుల్స్ మోటివేషన్ తెలుగు దినపత్రికలో

నియోజకవర్గ ఇంచార్జ్‌లు
మండల రిపోర్టర్‌లు కావలెను..

సంప్ర : 80086 22746



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## 52వ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ ఛాంపియన్ అనంతపూర్...







**కర్నూలు, మార్చి 10 (పీపుల్ మోటివేషన్ స్పోర్ట్స్ న్యూస్):-**

ఆదివారం కర్నూల్ నగరంలోని స్థానిక ఆదర్శ విద్యా మందిర్ హై స్కూల్ లో రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ ముగింపు పోటీలకు ముఖ్య అతిథిగా డాక్టర్ శంకర్ శర్మ పాల్గొని మాట్లాడుతూ పోటీలో నిర్వహణ కష్టతరమైనప్పటికీ ఇష్టంతో నిర్వాహకులు చేపట్టి విజయవంతం చేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందని, అలాగే ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలో రాణించి జిల్లాకు రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆయన కోరుకున్నారు. అనంతరం ఈ పోటీలలో ప్రధమ, ద్వితీయ, తృతీయ నిలిచిన అనంతపురం, పశ్చిమగోదావరి, కర్నూల్ జట్లకు కప్పులు పతకాలు ప్రతిభాపత్రాలు అందజేసి క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సి శ్రీనివాసులు, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు రామాంజనేయులు, వివిధ జిల్లాల క్రీడా సంఘ ప్రతినిధులు లక్ష్మణ్ చంద్రశేఖర రావు మహబూబ్ బాషా, జిల్లా హ్యాండ్ బాల్ సంఘం ప్రతినిధులు సువర్ణ గంగాధర్ కొండపోగు సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద ఎత్తున ఆర్.యు.ఎస్.ఎఫ్ మరియు ఆర్.పి.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘాలు టీడీపీలో చేరిక




**ఎమ్మిగనూరు, మార్చి 10 (పీపుల్స్ మోటివేషన్):-**

ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన ఆర్.యు.ఎస్.ఎఫ్ మరియు ఆర్.పి.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు అఫ్రీది, రఘునాథ్, నరసింహులు, అజయ్, వినయ్ మరియు వారి అనుచరులు సుమారు 300 మంది యువకులు ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డా బి వి జయనాగేశ్వర రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వీరికి టిడిపి పార్టీ కండువాలను కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అధికార వైసీపీ పార్టీ అధికారంలోకి రాక ముందు ప్రతి సంవత్సరం జనవరి నెలను జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని చెప్పి ప్రతి సంవత్సరం డిఎస్సీ నిర్వహిస్తానని చెప్పి యువతి యువకులను మోసం చేసి ప్రజా ప్రతినిధులకు నిరుద్యోగ సమస్యలపై మెమోరాండం ఇవ్వడానికి వెళ్లినా సరే విద్యార్థి సంఘ నాయకులపై తప్పుడు కేసులు నమోదు చేస్తూ అనేక ఇబ్బందులకు గురి చేసిన తుగ్లక్ నిర్ణయాల వల్ల యువత అంత విసిగి వేసారి తెలుగుదేశం పార్టీ నిరుద్యోగ యువతి యువకుల కోసం ప్రకటించి పథకాలకు ఆకర్షితులై టిడిపి పార్టీలోకి చేరుతున్నట్లు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# కర్నూలు నుండి రాష్ట్రంలోని ప్రధాన పట్టణాలకు రైళ్లు నడపాలి




- **మహబూబ్ నగర్ నుండి డోన్ వరకు రైల్వే డబ్లింగ్ పనులు సత్వరమే పూర్తి చేయాలి**
- **రైల్వే వ్యాగన్ వర్క్ షాప్ నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి**
- **కర్నూల్ - నంద్యాల, కర్నూలు - మంత్రాలయం మధ్య కొత్త రైల్వే లైన్లు వేయాలి**
- **పట్టణ పౌర సంక్షేమ సంఘం నిర్వహించిన చర్చ గోష్టిలో ప్రముఖుల డిమాండ్**

**కర్నూలు, మార్చి 10 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు నుండి రాష్ట్రంలోని విజయవాడ, విశాఖపట్నం, మచిలీపట్నం, కాకినాడ వంటి ప్రధాన పట్టణాలకు కొత్త రైళ్లు నడపాలని, మహబూబ్ నగర్ – డోన్ మధ్యలో రైల్వే ట్రాక్ డబ్లింగ్ పనులు సత్వరమే పూర్తి చేయాలని, పంచలింగాల వద్ద నిర్మిస్తున్న రైల్వే వ్యాగన్ వర్క్ షాప్ నిర్మాణం పనులు వెంటనే పూర్తి చేయాలని చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, రవీంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ జి పుల్లయ్య, సుందరయ్య స్ఫూర్తి కేంద్రం చైర్మన్ ప్రభాకర్ రెడ్డి తదితరులు డిమాండ్ చేశారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ముడుమాల యాకోబ్ అధ్యక్షతన బి ఏ ఎస్ ఫంక్షన్ హాల్లో జరిగిన చర్చా గోష్టి కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షులు, రైల్వే బోర్డు మెంబర్ విజయ్ కుమార్ రెడ్డి, రవీంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ జి పుల్లయ్య, పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు పుల్లారెడ్డి, సుందరయ్య స్ఫూర్తి కేంద్రం చైర్మన్ కే ప్రభాకర్ రెడ్డి, కర్నూల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు రామచంద్రారెడ్డి, బ్రహ్మయ్య, ఐలు (ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్) జిల్లా అధ్యక్షులు ఎస్. లక్ష్మణ్, న్యాయవాది రాము, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు నాగరాజు, ఏ. వెంకటేశ్వర్లు, మద్దిలేటి, సీనియర్ జర్నలిస్ట్ నరేందర్, తదితరులు పాల్గొన్నారు. చర్చగోష్టి కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కర్నూల్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యేలు కర్నూల్ ప్రజల రైల్వే ప్రయాణ అవసరాలను గుర్తించి పరిష్కరించడంలో విఫలమయ్యారని, రానున్న ఎన్నికలలో ప్రజల రైల్వే రవాణా అవసరాలను తమ ఎన్నికల అజెండాలో చేర్చేలాగా రాజకీయ పార్టీలపై పట్టణ పౌర సంక్షేమ సంఘం ఒత్తిడి తీసుకురావాలని కోరారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సాధారణ రైల్వే ప్రయాణికుల అవసరాలను గుర్తించడం లేదని, ప్యాసింజర్ రైళ్లు కనుమరుగవుతున్నాయని అత్యంత ఖరీదైన వందే భారత్ రైళ్లు తమ ప్రాధాన్యతగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని, సామాన్య రైలు ప్రయాణికుల అవసరాలను తీర్చేలాగా ప్రభుత్వం రైల్వే శాఖ వివరించాలని కోరారు. కర్నూలు నుండి విజయవాడ, విశాఖ, మచిలీపట్నం, కాకినాడ వంటి ముఖ్య పట్టణాలకు తక్షణమే రైళ్లు నడపాలని డిమాండ్ చేశారు. చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తున్నానని, రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు సహకరిస్తే మన కర్నూలు ప్రజలకు మరింత మెరుగైన రైల్వే సౌకర్యాలను సాధించుకోవచ్చని తెలిపారు. కర్నూల్ లో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కొరకు రైల్వే గూడ్ షెడ్ ను దూపాడు దగ్గరలోకి మార్చాలని, హ్యాంగ్ అవుట్ హోటల్ సమీపంలో నేషనల్ హైవే నుండి నంద్యాల రోడ్ వైపుకు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించాలని, కర్నూలు నుండి మంత్రాలయం, కర్నూల్ నుండి నంద్యాల రైల్వే లైన్లు వేయాలని, మహబూబ్నగర్ నుండి డోన్ వరకు రైల్వే డబ్లింగ్ పనులు పూర్తయితే కొత్త రైళ్లు నడిపేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అందరం కలిసి కర్నూల్ ప్రజల రైల్వే సౌకర్యాల మెరుగు కోసం కృషి చేద్దామని విజ్ఞప్తి చేశారు. రవీంద్ర విద్యాసంస్థల డైరెక్టర్ జి. పుల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత విజయవాడ, విశాఖ పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం ప్రజలకు పెరిగిందని దానికి అనుగుణంగా రైల్వే రవాణా సౌకర్యం పెంచాలన్న అవసరం ఉందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని గుర్తించాలని తెలిపారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు పుల్లారెడ్డి మాట్లాడుతూ రైల్వే స్టేషన్ అభివృద్ధికి నిధులు వెచ్చిస్తున్నారు కానీ, కర్నూల్ నుండి రైళ్లను పెంచే విషయంలో, పంచలింగాల దగ్గర నిర్మిస్తున్న వాగన్ వర్క్ షాప్ నిర్మాణాన్ని వేగవంతం చేయటంలో కేంద్ర ప్రభుత్వం, రైల్వే శాఖ శ్రద్ధ చూపడం లేదని అన్నారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం నగరంలోని అన్ని వర్తక, వాణిజ్య సంఘాలను, వివిధ రంగాలకు సంబంధించిన ప్రముఖులను కదిలించి కర్నూల్ ప్రజల రైల్వే సౌకర్యాల మెరుగు కొరకు కేంద్ర ప్రభుత్వంపై, ప్రజా ప్రతినిధులపై ఒత్తిడి తీసుకు వస్తుందని తెలిపారు. మహబూబ్ నగర్ నుండి డోన్ వరకు తక్షణమే రైల్వే డబ్లింగ్ పనులు పూర్తి చేయాలని, కర్నూలు నుండి విజయవాడ, విశాఖ, మచిలీపట్నం, కాకినాడ వంటి ప్రధాన పట్టణాలకు రైళ్లు నడపాలని, ఎక్స్ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీల సంఖ్య పెంచాలని, కరోనా సమయంలో రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలని, రైల్వేలలో సీనియర్ సిటిజనులు, వికలాంగులు, జర్నలిస్టులకు రాయితీ పునరుద్ధరించాలని, పంచలింగాల వద్ద రైల్వే వ్యాగన్ వర్క్ షాప్ నిర్మాణం సత్వరమే పూర్తి చేయాలని, కర్నూలు – నంద్యాల, కర్నూలు – మంత్రాలయం మధ్య కొత్త రైల్వే లైన్లు నిర్మించాలని సమావేశం తీర్మానించింది.

# చట్ట సభల్లో రాయలసీమ వాదాన్ని వినిపిద్దాం..





**కర్నూలు, మార్చి 10 (పీపుల్స్ మోటివేషన్):-**

చట్ట సభల్లో రాయలసీమ వాదాన్ని వినిపిద్దామని రాయలసీమ ప్రజా సమితి అధ్యక్షుడు కందనోలు కృష్ణయ్య తెలిపారు. స్థానిక కర్నూలు నగరంలోని బిర్లా కాంపౌండ్ నందు రాయలసీమ ప్రజా, విద్యార్థి సంఘాల నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయలసీమ జెఎసి చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు, పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె భాస్కర్, రాయలసీమ విద్యార్థి పోరాట సమితి అధ్యక్షుడు కె రవి కుమార్, రాయలసీమ విద్యార్థి సమాఖ్య అధ్యక్షుడు సీమ కృష్ణ, ప్రజా సంఘాల నాయకులు నక్కలమిట్ట శ్రీనివాసులు, వి.పోతన్న, కురువ బలరాం, జి. అయ్యన్న యాదవ్, జెవి కృష్ణయ్య, ప్రభాకర్, సురేంద్ర గౌడ్, నక్కలమిట్ట ఫౌండేషన్ అధ్యక్షులు నక్కలమిట్ట రఘు నందన్, జర్నలిస్ట్ మద్దిలేటి యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాయలసీమ జెఎసి చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..రాబోయే 2024 ఎన్నికలలో రాయలసీమ వాదాన్ని బలంగా వినిపించే అభ్యర్థులకు మద్దతుగా ఉంటామని తెలిపారు. అవసరమైతే రాయలసీమ సమస్యల పక్షాన పోరాటానికి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ సిద్ధమైతున్నామని తెలిపారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

సోమవారం । మార్చి । 11 । 2024

జనరల్ న్యూస్ 03

# నీతికి అవినీతికి మధ్య జరిగే యుద్ధంలో అంతిమ విజయం మాదే- కోట్ల





**బేతంచర్ల, మార్చి 10 (పీపుల్స్ మోటివేషన్):-**

వై ఎస్ జగన్మోహన్ రెడ్డి అవినీతి పాలనకు, రాక్షస పాలనకు ప్రజలు చరమగీతం చెప్పాలని డోన్ టిడిపి అభ్యర్థి కేంద్ర మాజీమంత్రి కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి కోరారు. ప్రస్తుతం జరగబోయే సాధారణ ఎన్నికలు నీతికి - అవినీతికి మధ్య జరిగే యుద్ధంలో అంతిమంగా విజయం నీతిదేనని అన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక టిడిపి కార్యాలయం నందు మండల కన్వీనర్ ఉన్నాం ఎల్లా నాగయ్య అధ్యక్షత విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాన్ని పాలించే రాజే అవినీతి పరుడైనప్పుడు రాష్ట్రంలో అరాచకం,దుర్మార్గపు పాలన రాజ్యమేలుతుందని ప్రజలు గమనించాలని అన్నారు. దేశ,రాష్ట్ర స్థాయిలో నిజాయితీకి మారు పేరు కోట్ల కుటుంబమని,కోట్ల కుటుంబన్ని విమర్శించే స్థాయి ఆర్థికమంత్రి బుగ్గనకు లేదని అన్నారు. రైతు కుటుంబం నుంచి రాజకీయాల్లో కోట్ల కుటుంబం ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులుగా, ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ చేశామని, రాజకీయ ముసుగులో రాజకీయాల్లోకి వచ్చి దొంగ వ్యాపారాలు చేయడం లేదని అన్నారు. డోన్ నియోజకవర్గంలో ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అధికారాన్ని అడ్డుపెట్టుకుని టిడిపి నాయకులపై తప్పుడు కేసులు పెట్టడం, పోలీసులను అడ్డుపెట్టుకుని అరాచకాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కోట్ల కుటుంబం నిత్య%శీ% ప్రజలకు అందుబాటులో ఉండడంతో, జిల్లా స్థాయిలో నాయకులకు, కార్యకర్తలకు ప్రజల హృదయాల్లో నిలిచిపోయామని అన్నారు. కోట్ల ఇంటికి వచ్చిన ప్రతి కార్యకర్తకు భరోసా ఇచ్చి భోజనం పెట్టె సంస్కృతి మాది అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామని ఎవరూ భయపడాల్సిన పని లేదంటూ ఆయన కార్యకర్తలకు భరోసానిచ్చారు. ఆర్థిక మంత్రి బుగ్గన అసెంబ్లీలో పిట్ట కథలు చెప్పే పిట్టల మంత్రి, నిధుల విషయంలో అప్పుల మంత్రి, నియోజకవర్గానికి రేకుల మంత్రి అంటూ తమ దైన శైలిలో విమర్శించారు. అంతే కాకుండా కోట్ల, కేయి కుటుంబాలు ఏనాడు ఫ్యాక్షన్ నిప్రోత్సహించలేదని, తమ వల్ల 200 మంది వితంతువులుగా మారారంటూ అనవసరమైన విమర్శలు చేస్తున్న ఆర్థికమంత్రి బుగ్గన ఆ 200 మంది వితంతువులను తీసుకువస్తే నేను పోటీ నుండి తప్పుకుంటానని, అలా నిరూపించకపోతే నీవు పోటీ నుండి తప్పుకుంటావా అంటూ సవాలు విసిరారు. ఎన్నికల ముందు సిమెంట్ నగర్ గ్రామంలో సిమెంట్ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ చెప్పి అధికారంలోకి వచ్చి తర్వాత స్థానికులను మోసం చేసి స్థానికేతరులకు ఉద్యోగాలు ఇవ్వడం దారుణమని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్థానికులకే సిమెంట్ ఫ్యాక్టరీ నందు ఉద్యోగాలు కల్పిస్తామంటూ యువతకు భరోసానిచ్చారు. వీటితో పాటు ప్రత్యేక హోదా సాధనకి కృషి చేస్తామని, తద్వారా పరిశ్రమలు, యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వర రెడ్డి, సీనియర్ నాయకులు పోలురు రాఘవరెడ్డి, భీమేష్ రెడ్డి, బుగ్గన ప్రసన్నలక్ష్మి, జాకీరుల్ల బేగ్, రూబెన్, రవీంద్ర నాయక్, మోహన్ గౌడ్, రంగారెడ్డి, సర్పంచులు శ్రీనివాస్ యాదవ్, నాగరాజు, కౌన్సిలర్ అంజి, దస్తగిరి, జనసేన నాయకులు చాముండేశ్వరి దేవి, చల్లా మద్దిలేటి, నాగరాజు, రామకృష్ణ అధిక సంఖ్యలో ఆయా గ్రామాల టిడిపి జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# దోచుకున్న వారిని కఠినంగా శిక్షించి, సొమ్మును రికవరీ చేసి, హాస్పిటల్‌ను సీజ్ చేయాలని సిపిఎం డిమాండ్

**డోన్, మార్చి 10 (పీపుల్స్ మోటివేషన్):-**




డోన్ పట్టణంలోని కంబాలపాడు హైవే ప్రక్కనున్న వైష్ణవి హాస్పిటల్ యాజమాన్యం దొంగ పేషెంట్లను సృష్టించి ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కోటి రూపాయలకు పైగా ప్రభుత్వ సొమ్మును స్వాహా చేసిన వైష్ణవి హాస్పిటల్ యాజమాన్యంపై వారికి సహకరించిన ఆరోగ్యశ్రీ సిబ్బంది పై తక్షణమే కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి ప్రభుత్వ సొమ్మును రికవరీ చేయాలని వైష్ణవి హాస్పిటల్ ను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని సీజ్ చేయాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ మార్కిస్ట్ సిపిఎం డోన్ పట్టణ, మండల కార్యదర్శి కార్యదర్శులు నక్కి శ్రీకాంత్, కోయలకొండ నాగరాజు, పార్టీ మండల కమిటీ సభ్యులు బాస్కర్ రెడ్డి, చిన్న రహిమాన్ లు డిమాండ్ చేశారు,ఆదివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో వారు ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతు వైద్య సేవలు పేద ప్రజల అందరికి అందుబాటులో వుండాలని, సమాన్య ప్రజలకు వరంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన పథకం వైయస్సార్ ఆరోగ్యశ్రీ అని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పట్టణంలోని ప్రయివేట్ హాస్పిటల్ వైష్ణవి మాత్రం పెద్ద ఎత్తున ప్రభుత్వ సొమ్మును స్వాహా చేయడం చాలా దుర్మార్గమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వైష్ణవి హాస్పిటల్ యాజమాన్యం ఆరోగ్యశ్రీ సిబ్బంది కుమ్మక్కై ప్రభుత్వ మరియు వైద్య అధికారుల కళ్ళు కప్పి పక్కనున్న అనంతపురం జిల్లా, గుత్తి పట్టణానికి, మరియు మండలానికి చెందిన కొంతమందిని రోజువారి కూలిగా చేసుకొని వారికి రోజుకి 300 నుంచి 500 రూపాయలు ఇస్తూ అంతేకాకుండా రవాణా ఖర్చులు కూడా ముట్టజెప్పి పేషంట్ల వేషాలు వేయించి వారి పేరుపై వైష్ణవి హాస్పిటల్లో యాజమాన్యం ఆరోగ్యశ్రీ సిబ్బంది కలిసి గుత్తి వాసులు పేసెంట్లగా వారికి ఆపరేషన్ చేసినట్టు హాస్పిటల్ యాజమాన్యం మరియు ఆరోగ్య మిత్రమా బృందం ప్రభుత్వ సొమ్ము కోటి రూపాయలకు పైగా దోపిడి పాల్పడ్డారని వారు ఆరోపించారు. ఇంత పెద్ద ఎత్తున ప్రభుత్వ సొమ్మును దోపిడీకి పాల్పడుతున్న వారిని కట్టడి చేయడంలో ఉన్నత జిల్లా వైద్యాధికారులు కళ్ళు మూసుకుని నిద్రపోతున్నారా అని వారు ప్రశ్నించారు గుట్టు చప్పుడు కాకుండా విచారణ పేరుతో ఒక వైద్యాధికారి హాస్పిటల్లో అడుగుపెట్టి విచారణ చేస్తున్నామని మభ్య పెట్టేందుకు హాస్పిటల్ కి వచ్చిన ఆ విచారణ వైద్యాధికారి హాస్పిటల్ యాజమాన్యం ముట్ట చెప్పిన లక్షల రూపాయలు జేబులో పెట్టుకుని విచారణను తొక్కి పెట్టింది నిజం కాదా అని వారన్నారు వైష్ణవి హాస్పిటల్ పై విచారణ నిజాయితీగా చేసి ఉంటే ఇప్పటికీ విచారణ చేసి 20 రోజులకు పైగా అవుతున్న ఇటువంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. లక్షల కోట్లు దోపిడి జరిగి దాదాపు20రోజులైన హాస్పిటల్ పై అధికారులు స్పందించకపోవడం చూస్తుంటే అధికారులకు వతాలు ముట్టింటాయని అని వారు తెలిపారు, రాష్ట్రంలోని ఎక్కడైనా ఏ ప్రైవేట్ హాస్పిటల్లో అయినా పేద ప్రజలకు నిజంగా ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్ కి పోతే పేషెంట్లు యొక్క చితిగతులను తెలుసుకొని పేసెంట్ ప్రాబ్లము ఆరోగ్యశ్రీ పథకం కు వర్తించేదైతే ముందుగా రాష్ట్ర వైద్యాధికారి కార్యాలయంకు అమరావతి పంపడం జరుగుతుందని, అక్కడ ఓకే అని అప్రూవల్ అయిన తర్వాతే ఆపరేషన్ కానీ వైద్య సేవలు కానీ హాస్పిటల్స్ డాక్టర్స్ ప్రారంభిస్తారు, అయితే ఇక్కడి వైష్ణవి హాస్పిటల్ ల్లో అలాంటివి లేకుండా ఆరోగ్యశ్రీ మిత్ర బృందం హాస్పిటల్ యాజమాన్యం చెయ్యి కలిపి ప్రభుత్వ సొమ్మును దోపిడీకి పాల్పడిన ఇప్పటికీ ఆరోగ్యశ్రీ సిబ్బందిని తొలగించడం కానీ హాస్పిటల్ ను సీజ్ చేయడం కానీ, హాస్పిటల్ యాజమాన్యంపై ఆరోగ్య సిబ్బందిపై కేసు నమోదు చేయడం కానీ ప్రభుత్వం నుంచి దోపిడీకి పాల్పడిన డబ్బులను రికవరి చేయడం కానీ ఎలాంటివి కూడా చేయకపోవడం చాలా దుర్మార్గమని వారన్నారు, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి నియోజకవర్గం లోని ఇంత పెద్ద ఎత్తున ఆరోగ్యశ్రీ ద్వారా ప్రభుత్వ సొమ్మును దోపిడీకి పాల్పడుతున్న హాస్పిటల్ పై చర్యలు తీసుకునే విధంగా ఆర్థిక మంత్రిగారు చొరవ తీసుకోవాలని వారు కోరారు. ఇప్పటికైనా వైద్య శాఖ రాష్ట్ర జిల్లా అధికారులు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తక్షణమే స్పందించి ప్రభుత్వ సొమ్మును దోపిడీకి పాల్పడిన వైష్ణవి హాస్పిటల్ ను సీజ్ చేసి ఆరోగ్యశ్రీ సిబ్బందిని తక్షణమే తొలగించి ఆరోగ్యశ్రీ సిబ్బంది పై వైష్ణవి హాస్పిటల్ యజమానంపై కఠినమైన కేసు నమోదు చేసి ప్రభుత్వ సొమ్మును రికవరీ చేయాలని లేని పక్షంలో కలిసి వచ్చే ప్రజాసంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు.

## సూర్య ప్రకాష్ రెడ్డిని కలిసిన బిజెపి నాయకులు




**డోన్, మార్చి 10 (పీపుల్స్ మోటివేషన్):-**

డోన్ పట్టణ టీడీపీ, బిజేపీ పొత్తులో భాగంగా ఉమ్మడి అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి జిల్లా కార్యదర్శి వడ్డే మహారాజ్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్మీ రామయ్య మండల అధ్యక్షులు ఆంజనేయులు, ఓబీసీ జిల్లా కార్యదర్శి ఉమ్మాజీ రావు, శశి, వెంకటేష్ తదితరులు కలసి పుష్పగుచ్చంతోశుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం లో బిజెపి రాష్ట్రము లో టీడీపీ ప్రభుత్వ ఏర్పాటు ఎంతో అవసరం ఉందని జాతీయ నాయకత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ అభ్యర్థుల గెలుపుకు కృషిచేస్తాం అని తెలపడం జరిగింది..

## దేవనకొండ మండల కుంకనూరు గ్రామంలో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు

- ప్రశాంత ఎన్నికలే లక్ష్యం..
- ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి





**దేవనకొండ, మార్చి 10 (పీపుల్స్ మోటివేషన్):-**

కుంకనూరు గ్రామంలో కేంద్ర సాయుధ బలగాల తో పోలీసుల కవాతు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి దేవనకొండ మండల సీఐ శ్రీనివాసులు మరియు పోలీస్ సిబ్బంది యుపిస్ పోలీసులు కుంకనూరు గ్రామంలో కవాతు నిర్వహించారని దేవనకొండ మండల సిఐ శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు-2024 దృష్టిలో ఉంచుకొని దేవనకొండ మండల సిఐ శ్రీనివాసులు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో దేవనకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుంకనూరు గ్రామ%శీ% లో కేంద్ర సాయుధ బలగాలతో కలిసి పోలీసు అధికారులు కవాతు నిర్వహిస్తూ, గ్రామ ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, వారిలో ధైర్యాన్ని నింపే విధంగా ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించారన్నారు.

**ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడానికి ప్రధాన కారణం..**

గ్రామాలలో ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడానికి 100 మంది కేంద్ర సాయుధ బలగాల పోలీసులతో కవాతు నిర్వహించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా దానికి మండల పోలీసు యంత్రాంగం సహకారం ఎల్లవేళలా ఉంటుందని మండల సిఐ శ్రీనివాసులు తెలిపారు.

## మహిళా లోకానికి స్ఫూర్తి సావిత్రిబాయి

**నెక్కొండ, మార్చి 10 (పీపుల్స్ మోటివేషన్):-**



నేటి ఆధునిక సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఇందుకు ప్రధానంగా అందరికీ స్ఫూర్తి సావిత్రిబాయి పూలే నే ఆమె వర్ధంతిని ఉద్యోగం చేస్తున్న ప్రతి మహిళ సగవరంగా నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వరంగల్ జిల్లా నెక్కొండ ఎం ఈ ఓ రత్నమాల అన్నారు. భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా ఆమె ఎందరో అణగారిన, వర్గాలకు, మహిళలకు ఆనాడే విద్యను అందించిన ప్రధాత అని నేటి సమాజంలో మహిళలు చదువు ఉద్యోగాలు చేస్తున్నారంటే ఆనాడు ఆమె ఎంతో కష్టనష్టాలకు ఓర్చుకొని మహిళలకు విద్యను నేర్పిస్తూ నేర్చుకోవాలని పిలుపునివ్వడంతోనే ఇంత చైతన్యం వచ్చిందని ఆమె తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మహిళ ఉపాధ్యాయురాలు, మహిళా మాజీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# బండ లాగుడు పోటీలను ప్రారంభించిన వైసీపీ నాయకులు





**ఆస్పరి, మార్చి 10 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆలూరు నియోజకవర్గ వైసీపీ ఇంఛార్జి బి.విరుపాక్షి సోదరుడు రాములు మరియు తనయుడు ఆలూరు నియోజక వర్గ వైసీపీ యువ నాయకులు చంద్రశేఖర్ ఆస్పరి మండలం బినిగేరి గ్రామంలో శ్రీ గిరి క్షేత్రంలో వెలసిన శ్రీ పంచలింగేస్వర స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం మహాశివరాత్రి సందర్భంగా శ్రీనివాస నాయన ఆధ్వర్యం నిర్వహిస్తున్న న్యూ కేటగిరీ ఎద్దుల బండ లాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలకు మొదటి బహుమతిగా 50,000/-రూపాయలు విరుపాక్షి అందించారు. ఈ కార్యక్రమంలో విరుపాక్షి సోదరుడు రాములు, తనయుడు యువనాయకులు చంద్ర శేఖర్, చిప్పగిరి ఎంపీపీ మారయ్యా, బినిగేరి సర్పంచ్ వెంకటేష్, జెడ్పీటీసీ దొరబాబు, ఎంపిటిసి సోమన్న, వైసీపీ సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు, బివిఆర్ యూత్ పాల్గొన్నారు.

## నీటి సమస్యను పరిష్కరించిన బుసినే విరుపాక్షి

**ఆలూరు/చిప్పగిరి, మార్చి 10 (పీపుల్స్ మోటివేషన్):-**





ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ఉన్నటువంటి నీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని గత సంవత్సరం ట్యాంకర్లతో సొంత నిధులతో మంచినీటిని తరలించి చిప్పగిరి మండలం ప్రజల దాహార్తిని తీర్చిన ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షి. ఈ సంవత్సరం కూడా రాబోయే వేసవి కాలములో ప్రజలు నీటి కొరకు ఇబ్బంది పడకూడదని, బాధ పడకూడదు అని ప్రజలకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించడానికి తన సొంత నిధులతో హంద్రీనీవా కాలువ నుండి ఖాజీపురం రిజర్వాయరుకు ట్రాక్టర్ల మోటార్లతో నీటిని నింపి చిప్పగిరి గ్రామ ప్రజల మంచినీటి దాహార్తిని తీర్చారు. ఈ నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తుమని సమస్య ఎక్కడుంటే ఆ సమస్యకు పరిష్కారం నేనే అవుతా అని బుసినే విరుపాక్షి అన్నారు.

## సయోధ్య కుదిర్చిన నారా లోకేష్ ప్రభుత్వం వచ్చాక తగిన గౌరవం ఇస్తామని హామీ



నంద్యాల టీడీపీ అభ్యర్థి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డితో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చర్చలు – ఇద్దరు నేతల మధ్య సయోధ్య కుదిర్చిన నారా లోకేష్. ప్రభుత్వం వచ్చాక తగిన గౌరవం ఇస్తామని బ్రహ్మానందరెడ్డికి లోకేష్ హామీ. ఫరూక్?తో కలిసి పనిచేసేందుకు ఒప్పుకున్న భూమా బ్రహ్మానందరెడ్డి. నంద్యాలలో తిప్పర మీసం...రా రమ్మని పిలుస్తోంది తెలుగుదేశం అంటూ...మాజీ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్..మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఉరకలేసే ఉత్సాహం తో సోమవారం నంద్యాలలో అడుగు పెట్టనున్నారు. నంద్యాల టీడీపీ పార్టీలోని ఫరూక్, భూమా కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. మరో వైపు మాజీ విత్తనాభి వృద్ధి సంస్థ చైర్మెన్ ఏవి సుబ్బారెడ్డి, సీనియర్ న్యాయవాది తులసి రెడ్డి తో పాటు మాజీ కౌన్సిలర్స్ ఏవిఅర్ ప్రసాద్, శివ శంకర్ యాదవ్ లతో కలిసి భూమా తిరుగుతారో లేదో అన్న సందేహం కార్యకర్తల్లో నెలకొంది. కేవలం ఫరూక్ తో మాత్రమే భూమా తిరుగుతారా అన్న ప్రశ్నలకు ఇద్దరు నేతలు సమాధానం చెప్పాల్సిందే. నంద్యాలలో తెలుగుదేశం పార్టీ బలం చేకురాలంటే అయింది ఏదో అయింది అనుకొని నేతలందరూ కలిసిపోతే నంద్యాలలో పసుపు జెండా రెపరెపలాడుతుంది అని కార్యకర్తలు అనుకుంటున్నారు. నంద్యాల ప్రజలు డబ్బుకు ఓటువేస్తారో...అభివృద్ధి, అభిమానానికి ఓటు వేస్తారో వేచి చూద్దాం... భూమా...ఫరూక్ కలయికతో నంద్యాలలో అభిమానులు, కార్యకర్తలు పండుగ చేసుకుంటున్నారు. భూమా కలిసిపోవడం తో ఏనుగును ఎక్కినంత సంతోషంలో అభిమాలు ఉన్నారు. చిలకలూరపేటలో బిజెపి, టిడిపి,జనసేన తో ప్రధాని మోడీ సభ అనంతరం నంద్యాలలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుతో భారీ సభ ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నట్టు సమాచారం. భూమా, ఫరూక్‌లు భారీ గా సభను విజయవంతం చేయాలని ప్రణాళికలు సిద్దం చేస్తున్నట్లు తెలుస్తోంది..

## ఉద్యమకారుల మహాసభను విజయవంతం చేయండి



**చెన్నారావుపేట, మార్చి 10 (పీపుల్స్ మోటివేషన్):-**

నర్సంపేట నియోజకవర్గ చేన్నరావుపేట మండల మలిదశ ఉద్యమకారుల సమావేశంలో మండల అధ్యక్షుడు ఉప్పునూతల లింగమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యమకారుల జిల్లా ఉపాధ్యక్షుడు మల్లడ్డి వీరారెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ మరియు పోతు జ్యోతి రెడ్డి ఆదేశానుసారం..మంగళవారం ఈరోజు హైదరాబాదులో జరిగే ఉద్యమకారుల మహాసభను ఉద్యమకారులంతా పాల్గొని విజయవంతం చేయవలేని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల టియుఎఫ్ ప్రధాన కార్యదర్శి మేడిది లక్ష్మణ్, గౌరవాధ్యక్షుడు వీరా సింగ్. కోశాధికారి సింగారపు సునీల్ కుమార్,మరియు శీలం రాజు, బానోతు గణేష,నూకల ముత్తయ్య, కాటి రాంబాబు, అరుణ్,తదితరులు పాల్గొన్నారు.

## విద్య బహుజనుల సామాజిక హక్కు..!



**శ్రీరంగాపూర్ /వనపర్తి, మార్చి 10 (పీపుల్స్ మోటివేషన్) :-**

బ్రాహ్మణులు మాత్రమే విద్యని అర్జించాలని ఉన్న ఆ కాలంలో ఎన్నో అవామనాలు, అవహేళనాలు. కష్టాలు కన్నీళ్లు ధైర్యంగా ఎదుర్కొని అణా గారిన అట్టడుగు ప్రజలకు ఉచిత విద్యను చెప్పిన భారతదేశ మొట్టమొదటి మహిళలు తల్లి సావిత్రిబాయి పూలే ఈరోజున (10-03-1897) 127వ వర్ధంతి సందర్భంగా ఘనంగా పూల మాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సంఘం సభ్యులు సంఘం పెద్దలు బిసి పెద్దలు నాయకులు ప్రతి ఒక్కరూ పాల్గొనడం జరిగింది.

## సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి ఘనంగా నిర్వహించిన రాయలసీమ మహిళ సంఘ్



**కర్నూలు, మార్చి 10 (పీపుల్స్ మోటివేషన్):-**

పట్టణంలో నిరాశ్రయులయ వసతి గృహం నందు సావిత్రిబాయి పూలే 127 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళ రాష్ట్ర కార్యదర్శి, వైస్సార్సీపీ నాయకురాలు రాయలసీమ మహిళ సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు రాయలసీమ శకుంతల మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3వ తేదీన మహారాష్ట్ర లో జన్మించింది. సావిత్రిబాయిపూలే భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, స్త్రీ విద్య కొరకు పాటుపడిన మహనీయురాలు జ్యోతిరావు పూలే ఖుషి పట్ల ఏర్పడిన జ్వాలనే నిశ్శబ్ద విప్లవం సావిత్రిబాయి అని వారు అన్నారు. అంతేగాక సావిత్రిబాయిపూలే శూద్ర అతిశూద్ర బాల బాలికల విద్యకు సర్వం త్యాగం చేసిన మహనీయురాలు, స్త్రీలు బాల్య వివాహాలు మరియు సతీసహగమనం ఆ రోజుల్లో ఎక్కువగా ఉండేవి వాటిని రూపుమాపడానికి విద్య ఒక్కటే మార్గమని కొనియాడారు. భారతదేశంలో మొదటి ఉపాధ్యాయురాలిగా ఆమెను ప్రకటించడం జరిగింది. 1852లో మహిళా సేవా మండల్ అనే మహిళా సంఘాన్ని సావిత్రిబాయి స్థాపించారని వారు తెలిపారు. మహిళా ఉద్యమ మహోన్నత స్త్రీ మూర్తి సావిత్రి బాయిపూలే అని వారు తెలిపారు. సావిత్రిబాయి 1897 మార్చి 10వ తేదీన కన్నుమూశారు. ఆమె చేసిన సేవలు స్థిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ నిర్వహకురాలు..మేనేజర్.. నిరాశ్రయ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచల్‌ప్రదేశ్ పీసీసీ చీఫ్ రాజీనామా

**అరుణాచల్‌ప్రదేశ్:**

ఎన్నికల వేళ కాంగ్రెస్‌కు వరుస దెబ్బలు తగలుతున్నాయి. హస్తం పార్టీని ఒక్కొక్కరు విడిచిపెడుతున్నారు. ఇటీవలే మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ నేతలు పార్టీని వీడి బీజేపీలో చేరారు. తాజాగా లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల వేళ అరుణాచల్‌ప్రదేశ్ పీసీసీ చీఫ్ రాజీనామా చేశారు. మాజీ ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు నబమ్ టుకీ తన పదవికి రాజీనామా చేసినట్లు ఆ పార్టీ నాయకుడు ఒకరు శనివారం తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు ఇటీవల బీజేపీలో చేరారు. ఈ నేపథ్యంలో నబమ్ టుకీ తన రాజీనామాను శుక్రవారం కాంగ్రెస్ అధ్యక్షుడికి పంపినట్లు తెలిసింది. తమ పార్టీ ఎమ్మెల్యేలు ఇతర పార్టీల్లోకి ఫిరాయించకుండా అడ్డుకోలేకపోయిందుకు నైతిక బాధ్యత వహిస్తూ ఆయన రాజీనామా చేసినట్లు పీసీసీ ప్రధాన కార్యదర్శి గ్యామర్ తానా చెప్పారు. నబమ్ టుకీ రాష్ట్రంలోని సగాలీ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సీఎల్‌పీ నాయకుడు కూడా. ఇక తూర్పు సియాంగ్ జిల్లాలోని మెబో నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన లాంబో తాయెంగ్ ఇటీవల బీజేపీలో చేరారు. అలాగే గత నెలలో మరో ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నినాంగ్ ఎరింగ్, వాంగ్లిన్ లోవాంగ్‌డాంగ్ బీజేపీలో చేరారు. ఈ పరిణామాల నేపథ్యంలో పీసీసీ చీఫ్ తన పదవికి రాజీనామా చేశారు.